# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 453 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.31.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## రేవంత్ రెడ్డి ప్రభుత్వ కృషితో రాష్ట్రానికి రానున్న 51 వేల టన్నుల యూరియా




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30

రైతన్న ను రాజు ను చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.. రైతన్న లకు అండగా ఉండేది ఒక్క కాంగ్రెస్ సర్కారే రైతన్న లు ఎవ్వరు అధైర్యం చెందొదు.

## ఎమ్మెల్సీగా మాజీ ఇండియా క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30

గవర్నర్ కోటలో ఎమ్మెల్సీలుగా కోదండరాం అజారుద్దీన్ పేర్లను సిఫార్సును చేస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోట ఎమ్మెల్సీల పేర్లను సిఫార్సు చేసింది, అయితే కోదండరాం పేరుతో పాటు ఈసారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించింది, రేవంత్ సర్కార్,

తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న ట్లు వెల్లడించింది. ఈ మేరకు లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.అంతేకాకుండా.. రిజర్వేషన్లలో సీలింగ్ క్యాప్ ఎత్తివేతకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. స్పెషల్ జీవోతో ఎన్నికలకు వెళ్లాలని డెసిషన్ తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని నిర్ణయం తీసుకుంది.

కాగా.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎన్నికను రద్దు చేసింది సుప్రీంకోర్టు.. అయితే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్సీగా అజహరుద్దీన్ ఎంపిక ఆసక్తికరరంగా మారింది.

## విశాఖలో జనసేన బహిరంగ సభ.



విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 30

దశాబ్ధకాలం సినిమాలపై దృష్టి సారించలేకపోయా-పవన్. జనసేనతోనేకొనసాగా..ఫలితంగానే రికార్డు విజయం. కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడగలను-పవన్‌కల్యాణ్. కార్యకర్తల మాటలు వినాలనే అందరినీ పిలిచాం. కుటుంబం కోసం పెట్టిన పార్టీ కాదు.. జనసేన. దేశమంతా మన పార్టీ గురించి మాట్లాడాలనుకున్నా. ఇకపై పార్టీని నేనే ఆఫీస్ నుంచి మానిటర్ చేస్తాను. అధికారంఉన్నా కాంట్రాక్టులు తీసుకోలేదు-పవన్‌కల్యాణ్. ఐడియాలజీ ఉండాలి.. అదే సమయంలో వ్యూహాలుండాలి. మా ఐడియాలజీని చాలామంది అపహాస్యం చేశారు. అధికారంలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించాం. కమ్యూనిజం అని నమ్మిన రష్యా ఏమైంది. సంపూర్ణమైన అవగాహనతోనే అన్నీ మాట్లాడుతున్నాం-పవన్.

## పింఛన్ల పంపిణీలో ఆలస్యానికి చెక్మంత్రి సీతక్క కీలక ప్రకటన



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30 ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంను అమలు చేస్తోంది. ఈ పథకం లక్ష్యం ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా ఇవ్వడం. ఒంటరి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్ఐవీ బాధితులు, డయాలసిస్ రోగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు వంటి అనేక వర్గాలకు ఈ పింఛన్లు ఒక ఆశ్రయం లాంటివి. ప్రస్తుతం మొత్తం పదకొండు రకాల పింఛన్లు ఈ పథకం కింద అందజేస్తున్నారు. అయితే పింఛన్ దారులు డబ్బులు అందజేసే క్రమంలో వారి ఫింగర్ ప్రింట్ తీసుకునేందుకు ఇప్పటి వరకు 2జీ అధారిత ఫింగర్ ప్రింట్లను వాడేవారు. దీంతో అటు సిగ్నల్ రాక.ఇటు ఫింగర్ ప్రింట్ సరిగ్గా పడక.. కూలి పనులు చేసే వారు, శారీరకంగా బలహీనులు, రోగులు వంటి వారికి పింఛన్ పొందడంలో అనేక సమస్యలు ఎదురయ్యేవి. ఈ ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిష్కారాన్ని ప్రవేశపెట్టింది. ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ ద్వారా ఇప్పుడు ధృవీకరణ జరగనుంది. దీని వలన 'సరైన వ్యక్తికి - సరైన పింఛన్ - సరైన సమయంలో' అందేలా ఒక పారదర్శక విధానం అమల్లోకి వస్తోంది.

ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ. 15.50 కోట్ల బడ్జెట్ కేటాయించి.. 5%+% ఆధారిత %ూ%1 ఫింగర్ ప్రింట్ పరికరాలు, స్మార్ట్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 6,300 బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు పరికరాలు పంపిణీ చేయనున్నారు. ములుగు జిల్లా పస్రా కేంద్రంలో మంత్రి సీతక్క , కలెక్టర్ టీఎస్ దివాకర్ కలిసి ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పోస్టుమాస్టర్లకు పరికరాలు చేరనున్నాయి. ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి బాధ్యతను టి జి ఆన్లైన్. చేపట్టింది. నూతన టెక్నాలజీ వల్ల ధృవీకరణ ప్రక్రియ కేవలం మూడు సెకన్లలో పూర్తవుతుంది. ఇక లబ్ధిదారులు పొడవాటి క్యూల్లో గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా.. తక్షణమే పింఛన్లు పొందగలుగుతారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ కొత్త విధానం పింఛన్ పంపిణీ వ్యవస్థను డిజిటల్ రూపాంతరం చేస్తుందని తెలిపారు. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా.. ప్రభుత్వ పథకాలపై నమ్మకం పెంపొందించనుందని అన్నారు. పింఛన్‌దారుల సమస్యలను అర్థం చేసుకొని ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పింఛన్ పొందడం ఒక పెద్ద సవాలుగా ఉండేది. అయితే ఆధునిక సాంకేతికత వినియోగంతో పింఛన్ దారులు ఇక ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. డిజిటల్ రూపాంతరంతో ప్రభుత్వం తీసుకున్న ఈ అడుగు.. భవిష్యత్తులో ఇతర సంక్షేమ పథకాలకూ మార్గదర్శకంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మాగంటి మృతికి సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30



అసెంబ్లీలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించా రని తెలిపారు.1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా 1988-93 లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు.? సినిమా రంగంపై అభిమానంతో 'పాతబస్తీ'(1995), 'రవన్న'(2000), 'భద్రాద్రి రాముడు' (2004), 'నా స్టైలే వేరు' (2009) వంటి నాలుగు సినిమాలకు గోపీనాథ్ నిర్మాతగా వ్యవహరించారని స్మరించుకున్నారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సంచలన నిర్ణయం ద్వారా 50% రిజర్వేషన్ సీలింగ్ (కోటా పరిమితి) ను సడలించడాన్ని టార్గెట్ చేస్తోంది. ఈ దిశగా ప్రత్యేక జీవో (గవర్నమెంట్ ఆర్డర్) జారీ చేయడానికి సిద్ధం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ ను ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయనుంది. పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(%ూ%) కు సవరణ: పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(%ూ%) లో సవరణలు చేయాలని కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సవరణతో బీసీ వర్గాలకు పంచాయతీ రాజ్ ఎన్నికలలో అధిక రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉంటుంది. ఈ సవరణ ద్వారా, బీసీ వర్గాలు ప్రాతినిధ్యం పెంచుకొని, వారికి మరింత స్థానం, అధిక అవకాశాలు కల్పించడానికి మద్దతు లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 50% సీలింగ్‌ను సడలించేందుకు చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టే నిమిత్తం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనితో, రిజర్వేషన్ల కోటా పరిమితిని నెమ్మదిగా పెంచవచ్చు. ప్రస్తుతం దేశంలో ఉన్న




50% రిజర్వేషన్ సీలింగ్ (పరిమితి) ను తొలగించడం ద్వారా, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మరిన్ని అవకాశాలు ఉండనున్నట్లు తెలుస్తోంది.

ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించకపోవడం:

ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఆర్డినెన్స్ కు ఆమోదం లభించకపోవడంతో, జీవో (గవర్నమెంట్ ఆర్డర్) ద్వారా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జీవో ద్వారా, కొత్త రిజర్వేషన్ విధానాన్ని త్వరలో అమలు చేయనుంది. ఈ జీవో కోసం ప్రభుత్వ ఆమోదం ఇప్పటికే సిద్ధం అవుతోంది. ఈ జీవో అమలు చేయడం ద్వారా, తెలంగాణలో బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు, పంచాయతీ ఎన్నికలలో మరింత ప్రాతినిధ్యం ఉంటుంది జి ఎన్ ఆర్

# ఖబర్దార్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు




నివాస్ న్యూస్ ప్రతినిధి

ఆదివాసులను గిరిజనులను వేరు చేయాలని చూస్తే బిడ్డా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం సోయం బాబు రావు, తెల్లం వెంకటరావు గార్లు చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను వదిలిపెట్టాలి. వీరు కనక ఇదే వైఖరితో కొనసాగితే గిరిజనులు బంజారా బిడ్డల చేతిలో గుణపాఠం నేర్చుకుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖర్యాన్ని తెలియజేయాలి లేనియెడల రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్లో మేమ్ ఏంటో చూపిస్తాం గిరిజనులు- లంబాడాలు అన్నదమ్ములగా ఉండే మా మద్యాలో చిచ్చు పెట్టాలనుకుంటున్న తెల్లం వెంకట్రావు ఖబర్దార్ ,ఈ రోజు నువ్వు ఎమ్మెల్యే స్థాయిలో ఉన్నవంట్టే ఆది గిరిజనుల, లంబాడాల ఓట్లాతో ఆది గుర్తు పెట్టుకో జాగ్రత భవిష్యత్ కార్యాచరణ చూస్తారు, ఇటి విషయాన్ని వెంటనే తిరస్కరించాలి లేనియెడల గిరిజనులు, బంజారాలు లక్షలాది సంఖ్యలో మీ ఇంటిని ముట్టడిస్తాం,జాగ్రత. మీ : గోర్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణికుమార్ నాయక్

# పదవి విరమణ కార్యక్రమం కు హాజరు అయిన సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్



ఏటూరునాగారం నివాస్ న్యూస్ ఆగస్టు 30

శనివారంరోజు ఐ టి డి ఏ. ఏటూరునాగారం కార్యాలయం లో అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ అధికారి కోరం క్షేత్రయ్య, సీనియర్ అసిస్టెంట్ దుర్గయ్య లు పదవి విరమణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ గారు హాజరు అయి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం చెర్ప రవీందర్ మాట్లాడుతు పదవి విరమణ సహజం అని అన్నారు. ఈ కార్యక్రమం లో రవి రాంబాబు వీరమోహన్ రావు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివారంఅసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30

రిపోర్టును సభలో ప్రవేశ పెట్టబోతున్న సీఎం రేవంత్ రెడ్డి ఉదయం 9 గంటలకే సభలో రిపోర్ట్ అనంతరం 9.30 గంటలకు కేరళ వెళ్లనున్న ముఖ్యమంత్రి తిరిగి సాయంత్రం 4.30 గంటలకు హైదరాబాద్ కు రాక వచ్చాక.. నేరుగా అసెంబ్లీకి.. కాళేశ్వరంపై చర్చలో పాల్గొనే అవకాశం

# ఘనంగా కోనేరు జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 30

కొత్తగూడెంలో గల కొత్తగూడెం క్లబ్ ఆవరణలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో ఈరోజు మాజీ మంత్రి లయన్ కోనేరు నాగేశ్వరరావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి కోనేరు ట్రస్ట్ చైర్మన్,కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, కోనేరు పూర్ణచంద్రరావు (పెద్దబాబు)కోనేరు ట్రస్ట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ముఖ్య అతిథులుగా పాల్గొని కోనేరు నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి,

కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు

ఈ సందర్భంగా కోనేరు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ కొత్తగూడెం అభివృద్ధిలో కోనేరు నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారని,అన్న ఎన్టీ రామారావు ముఖ్య అనుచరుడిగా కొత్తగూడెంని అభివృద్ధి పథంలో నడిపించారని, రాజకీయంగానే కాక లయన్స్ క్లబ్ ద్వారా కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వారు లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు,ఎస్.కె.మసూద్, అన్వర్,ప్రభాకర్,ప్రసాద్,బజాజ్ ప్రభాకర్,రిటైర్డ్ పోలీస్ అధికారి శివ,రావి రాంబాబు, యలమంచిలి శ్రీనివాస్,జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధాకర్,బుగుల రవిగౌడ్, లయన్ కె నాగేశ్వరరావు,ఎండి అజీమ్,గోపయ్య,అభినవ్,కంచం నాగయ్య,తదితరులు పాల్గొన్నారు

# ఆశీర్వాదం తీసుకున్న చేతులతో నానమ్మ మృతిపై ఐకాన్ స్టార్ భావోద్వేగం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30

అల్లు కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. అల్లు అరవింద్ తల్లి, దివంగత ప్రముఖ నటుడు అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి 1:45 గంటలకు వృద్ధాప్య కారణాలతో ఆమె తుదిశ్వాస విడిచారు. శనివారం మధ్యాహ్నం కోకాపేటలో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి. అల్లు కనకరత్నమ్మ మృతి వార్తతో అల్లు, కొణిదెల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖకు కనకరత్నమ్మ తల్లి కావడంతో చిరంజీవి కుటుంబానికి ఇది తీరని లోటు. ఈ సందర్భంగా చిరంజీవి తన బాధను వ్యక్తం చేస్తూ %శ% (గతంలో ట్విట్టర్)లో ఒక ఎమోషనల్ పోస్ట్ చేశారు. “మా అత్తయ్య గారు.. కీ.శే అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ శివైక్యం చెందటం ఎంతో బాధాకరం. మా కుటుంబాలకు ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను ఓం శాంతిః” అని పేర్కొన్నారు. నానమ్మ కనకరత్నమ్మ మరణ వార్త తెలియగానే ముంబైలో షూటింగ్‌లో ఉన్న అల్లు అర్జున్ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నారు. నానమ్మ పార్థివదేహానికి నివాళు లర్పించారు. ఆమెతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. గతంలో, 'పుష్ప' సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత జైలు సన్నివేశం నుంచి బయటపడినప్పుడు, అల్లు అర్జున్‌కు నానమ్మే స్వయంగా దిష్టి తీశారు. ఆ సమయంలో ఆమె కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు.. అటు రామ్ చరణ్ కూడా మైసూర్ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. అమ్మమ్మ పార్థివదేహానికి నివాళుల్పించారు. అంత్యక్రియల ఏర్పాట్లను అల్లు అరవింద్, చిరంజీవి దగ్గరుండి చూసుకుంటున్నారు. త్రివిక్రమ్, ఘట్టమనేని శేషగిరిరావు, పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా, మురళిమోహన్, నాగచైతన్య, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, బన్నీ వాసు, దగ్గుబాటి వెంకటేష్, జీజీవిత రాజశేఖర్, శ్యామలా దేవి, వంటి పలువురు సినీ ప్రముఖులు అల్లు కనకరత్నమ్మ పార్థివదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె మృతి తెలుగు సినీ పరిశ్రమలో విషాదఛాయలు నింపింది.

# కాళేశ్వరం నివేదికపై మళ్లీ హైకోర్టుకు!

**మధ్యంతర అప్లికేషన్ దాఖలు చేసే యోచనలో బీఆర్ఎస్**
**అసెంబ్లీలో కాళేశ్వరంపై చర్చకు కేసీఆర్ హాజరుపై సందిగ్ధం**
**ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ**
**సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ పిటిషన్ వేసినట్లు సమాచారం**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30

హైదరాబాద్ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ పార్టీ.. మరోమారు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని భావిస్తోంది. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన ఆ పార్టీ.. మరోమారు మధ్యంతర అప్లికేషన్ (ఐఏ)ను దాఖలు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. సోమవారం హైకోర్టుకు వెళ్లేందుకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తోంది.

శనివారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్ కీలక నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతోపాటు పీసీ ఘోష్ కమిషన్‌పై కోర్టుకు వెళ్లే అంశంపై కేసీఆర్ పలు సూచనలు చేసినట్లు తెలిసింది.


హైకోర్టులో మధ్యంతర అప్లికేషన్

విచారణకు రాకమునుపే అసెంబ్లీలో ఘోష్ కమిషన్ నివేదికను పెట్టేందుకు రేవంత్ ప్రభుత్వం ఆదివారం కూడా అసెంబ్లీని నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు ఈ భేటీలో అభిప్రాయం వ్యక్తమైంది. ఒకవేళ అసెంబ్లీలో నివేదికను ప్రవేశ పెడితే వినిపించాల్సిన వాదనపై ఇప్పటికే హరీశ్‌రావు పూర్తిస్థాయిలో కసరత్తు చేసినట్లు సమాచారం.

అయితే, అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ హాజరు కాకపోవటమే మంచిదని పార్టీ నేతలు చెప్పినట్లు తెలిసింది. అసెంబ్లీలో చోటు చేసుకునే పరిణామాల ఆధారంగా కేసీఆర్ హాజరయ్యేదీ లేనిదీ తెలుస్తుందని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్!

పీసీ ఘోష్ కమిషన్‌ను కొట్టేయడం లేదా స్టే కోసం బీఆర్ఎస్



సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించే అవకాశం ఉందన్న సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కేవియట్ దాఖలు చేసినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని ఆ కేవియట్‌లో కోరినట్లు సమాచారం. బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేస్తే... ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో వాదనలు వినిపిస్తామని పేర్కొన్నట్లు తెలిసింది.

వారి సభ్యత్వంపై సందిగ్ధం

గవర్నర్ కోటాలో గతేడాది ఆగస్టు 16న ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసిన ప్రొ. కోదండరాం, ఆమేర్ అలీఖాన్‌లు శనివారం నుంచి మండలి సమావేశాలకు హాజరు అవుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. వీరిద్దరి సభ్యత్వాలను రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 13న మధ్యంతర ఉత్తర్వులిచ్చిన విషయం తెలిసిందే. సుప్రీం ఉత్తర్వులను పరిశీలించే బాధ్యతను ప్రభుత్వం న్యాయశాఖకు, అడ్వొకేట్ జనరల్‌కు అప్పగించింది. ఇప్పటివరకు ఈ 2 స్థానాలు ఖాళీ అయినట్లు మండలి చైర్మన్ ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# మెహూల్ ఛోక్సీ బెయిల్ పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి (పిఎన్‌బి) వేల కోట్ల రూపాయలను రుణాల ద్వారా తీసుకుని.. ఎగ్గొట్టి బెల్జియంలో తలదాచుకున్న వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఆ దేశంలో కోర్టు మరోసారి తిరస్కరించింది. గతంలో తన అరెస్టుని బెల్జియం కోర్టులో ఛోక్సీ సవాల్ చేయగా..న్యాయస్థానం తిరస్కరించింది. తాజాగా మరోసారి కోర్టును ఆశ్రయించారు. అయితే, న్యాయస్థానంలో అతడికి మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 22న అతను కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లో అతడు తన నివాసంలో ఉంటూ అధికారుల నిఘాలో ఉండడానికి అనుమతించాలని అభ్యర్థించగా .. ఆగస్టు 26న విచారణ చేపట్టిన ధర్మాసనం ఛోక్సీ బెయిల్‌ను తిరస్కరించిందని సంబంధిత అధికారి పేర్కొన్నారు. అతడికి బెయిల్ మంజూరు చేస్తే సులభంగా ఇతర దేశాలకు పారిపోయే అవకాశం ఉందని భారత్ బెల్జియం కోర్టులో పేర్కొన్నట్లు కూడా తెలిపారు. ఛోక్సీని తమకు అప్పగించాలంటూ సిబిఐ, ఇడి చేసిన అభ్యర్థనతో ఛోక్సీను ఏప్రిల్ 11న ఆంటిగ్వా పోలీసులు అరెస్టు చేశారు. దాంతో నాలుగు నెలలకు పైగా అక్కడి జైలులోనే ఉన్నారు. ఛోక్సీ , అతని కంపెనీలకు సంబంధించిన అదనపు సమాచారాన్ని, ఆధారాలను అందించడానికి సిబిఐ కిందటి నెలలో ఆంటిగ్వాకు వెళ్లింది.

# ములుగు జాతీయ రహదారిపై కాంగ్రెస్ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం





ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 30

శనివారంరోజు ములుగు జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ములుగు జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం గారు మాట్లాడుతూ

భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి తల్లిగారిపై అభ్యంతరకరమైన,అనుచిత వ్యాఖ్యలు చేసిన సంఘ విద్రోహి మహ్మద్ రిజ్వీని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, భారత దేశ మహిళల,ప్రజల భావోద్వేగాలను,కించపరచే విధంగా దెబ్బతీస్తోందని తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన కఠినంగా కోరారు.

లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ రోజులు దగ్గర పడ్డాయని పార్టీ ని పాతాళంలోకి ప్రజలు తొక్కుతారు అని అన్నారు.


“దేశానికి ప్రధానమంత్రిని అవమానించడం అంటే స్త్రీ ని గౌరవంగా భరతమాతలాగా పూజించు కొనే సంప్రదాయం గల దేశం మన భారత దేశం అలాంటి స్త్రీల పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇది కాంగ్రెస్ పార్టీ నైజం ఇలాంటి వాఖ్యలు చేయడం అంటే భారత ప్రజలందరినీ,మహిళాలోకాన్ని అవమానించడం వంటిదే. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలను బీజేపీ ఎప్పటికీ సహించదు” జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్యా జవహర్ లాల్,జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు,అల్లెశోభన్ బిజేపీ ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవింద్రాచారి, నగరపు రమేష్,జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి మండల లవణ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇమ్మడి రాకేశ్ యాదవ్ , రవి రెడ్డి,మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గద్దల హరిబాబు,సంపత్, మహిళా నాయకురాలు కొర్ర సుమలత , ఎల్కతుర్తి శ్రీహరి,లాకావత్ రాజ్ కుమార్ ,కుక్కల పవన్,సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి పెంచే వ్యూహం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% కోటాపై సర్కారు దృష్టి**
**సెంబ్లీ ముందుకు పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు..**
**పార్టీల అభిప్రాయం తీసుకోవడం ద్వారా పైచేయి సాధించే వ్యూహం**
**శాసనసభ ద్వారా బిల్లును గవర్నర్‌కు పంపే ప్రణాళిక**
**అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ఆధారంగా 42% రిజర్వేషన్లపై అధికారిక ఉత్తర్వులు?**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన చట్టానికి అసెంబ్లీలో సవరణను ప్రతిపాదించనుంది. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ శనివారం నుంచి ప్రారంభం కానున్న వర్షాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285 (ఏ)కు సవరణ ప్రతిపాదిస్తూ పెట్టే ఈ బిల్లుపై చర్చించి అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను తీసుకోవడం ద్వారా అటు చట్టబద్ధంగా, ఇటు రాజకీయంగా పైచేయి సాధించాలనేది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. వాస్తవానికి ఇదే అంశంపై రాష్ట్ర మంత్రివర్గం చేసిన ఆర్డినెన్సును గవర్నర్ ద్వారా రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. ఆ ఆర్డినెన్సు రాష్ట్రపతికి వెళ్లి దాదాపు రెండు నెలలవుతున్నా ఇంకా అది పెండింగ్‌లోనే ఉంది. ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలు సానుకూలంగా ఉంటే ఆర్డినెన్సులో స్వల్ప మార్పుతో అసెంబ్లీలో బిల్లు పెట్టి మరోమారు గవర్నర్‌కు పంపడం ద్వారా ఒత్తిడి పెంచాలనే వ్యూహంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ భేటీలో అసెంబ్లీలో బిల్లు పెట్టడంపై తీర్మానం చేసే అవకాశం ఉంది.



కోర్టుల ముందుకు 'ఏకాభిప్రాయం'!

ఈ బిల్లుపై ప్రధాన రాజకీయ పక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐల అభిప్రాయాలు తీసుకోవడం ద్వారా రిజర్వేషన్ల పరిమితి విషయంలో రాజకీయ ఏకాభిప్రాయం ఉందనే వాదనను కోర్టుల ముందు ఉంచవచ్చనేది కూడా ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది.

మరోవైపు ఈ బిల్లు విషయంలో బీజేపీ వినిపించే అభిప్రాయాన్ని బట్టి ఆ పార్టీని ఇరుకున పెట్టాలని, తాము చేస్తున్న పోరాటాన్ని మరోమారు బీసీలకు వివరించేందుకు ఈ సమావేశాలను వేదికగా ఉపయోగించుకోవాలనే రాజకీయ ఎత్తుగడతో ప్రభుత్వం ముందుకెళుతోందని అంటున్నారు. ఈ బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదిస్తే, దీని ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు కూడా విడుదల చేయనుందని సమాచారం.


## సరూర్ నగర్ భర్త హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

డంబెల్స్‌తో కొట్టి భర్తను చంపిన భార్య చిట్టి కొద్దికాలం క్రితమే భార్య చిట్టికి పరిచయమైన ప్రియుడు హరీష్ ఈ పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీయడంతో, భార్య చిట్టిని మందలించిన భర్త శేఖర్ దీంతో భర్త అడ్డు తొలగించుకోవాలని పడుకున్నాక ప్రియుడు హరీష్‌ను ఇంటికి పిలిపించిన చిట్టి పడుకున్న శేఖర్ గొంతు నులిమిన హరీష్.. భర్త ప్రతిఘటించడంతో డంబెల్స్‌తో తలపై కొట్టి చంపిన చిట్టి ఉదయం అవ్వగానే పోలీసులకు ఫోన్ చేసి, తన భర్త రాత్రి ఎవరితోనో గొడవపడి వచ్చి పడుకున్నాడు.. ఉదయం చనిపోయాడు అని చెప్పిన భార్య ఆమె తీరుతో అనుమానం వచ్చి విచారించగా, ఇద్దరం కలిసి చంపినట్లు ఒప్పుకున్న చిట్టి నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం మాదారం గ్రామానికి చెందిన శేఖర్‌తో చిట్టికి 2009లో వివాహం వీరికి ఒక కూతురు, ఒక కుమారుడు.. కూతురు హాస్టల్లో ఉంటూ చదువుకుంటుండగా, హత్య జరిగిన రోజు కుమారుడిని వినాయకుడి దగ్గర పడుకోమని పంపించిన చిట్టి

## భర్తను చంపేసి. భార్య ఆత్మాహత్యాయత్నం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

హైదరాబాద్ కూకట్ పల్లి హౌజింగ్ బోర్డులో విషాదం అప్పుల బాధ భరించలేక దంపతులు ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం దీంతో, మొదట భర్తను చంపేసిన భార్య.. తరువాత తాను ఆత్మహత్యాయత్నం ఇరుగు పొరుగు గుర్తించి, ఆమెను ఆసుపత్రికి తరలించగా.. చికిత్స అందిస్తున్నారు

## కాళేశ్వరం రిపోర్టుపై శనివారంసాయంత్రం 7 గంటలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

జలసౌధకు రావాలని ఎమ్మెల్యేలకు ఆదేశం సెల్ ఫోన్లు, గన్ మెన్లను అనుమతించడం లేదని స్పష్టం

## ఉపాధ్యాయురాలి ఆత్మహత్య!




**కాగజ్నగర్, నివాస్ న్యూస్ఆగస్టు 30**

పిల్లలు కలగడం లేదని మనస్థాపంతో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మిరుదొడ్డి కవిత ఆత్మహత్య...?? ఈమె ప్రస్తుతం కౌటాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా సేవలు అందిస్తున్నారు. ఆమె భర్త జియో ఆఫీసు లో పని చేస్తున్నాడు. ప్రస్తుతం వీరు కాగ జ్ నగర్ పట్టణం లోని ఎల్లా గౌడ్ తోట ప్రాంతంలోని యాక్సిస్ బ్యాంక్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కాగజ్నగర్ పట్టణంలోని యెల్ల గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో డెడ్‌బాడీనీ శుక్రవారం రాత్రి భద్రపరిచారు. ఆత్మహత్యకు గల పూర్తి సమాచారం తెలుయాల్సి ఉంది. వారి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఆమెకు పిల్లలు కలగడం లేదని అందుకే ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంతంలో వారి తల్లి గారి ఇంటి దగ్గర మొన్ననే గణేష్ విగ్రహాన్ని ఆమె తన సొంత డబ్బులతో స్పాన్సర్ చేశారు. ఈరోజు కూడా ఆ గణనాధునికి ప్రసాదాన్ని తమ ఇంటి నుండి వండి పంపించినట్టు వారి కుటుంబీకులు, స్థానికులు తెలిపారు. ఎంతో మంచిగా అందరితో కలిసి మెలిసి కలివిడిగా తిరిగే కవిత మా మధ్యలో లేకపోవడం మేము జీర్ణించుకోలేకపోతున్నామని వారి కుటుంబీకులు, స్థానికులు శోకతప్త హృదయంతో తెలిపారు.

## కనక రత్నం కన్నుమూత శోక సముద్రములో అల్లు కుటుంబం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృ మూర్తి, దివంగత నటుడు అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నం కన్నుమూత..! శనివారంరోజు తెల్లవారుజామున చివరిశ్వాస వదిలినట్లు తెలిపిన కుటుంబసభ్యులు..! ఆమె వయస్సు 94ఏళ్ళు..! విషయం తెలిసిన వెంటనే ముంబై నుండి బయలుదేరిన అల్లు అర్జున్! ఈరోజు మధ్యాహ్నం కోకాపేటలో అంత్యక్రియలు..! ఫోటో – భర్త రామలింగయ్యతో కనకరత్నం

## దంతాల పల్లి మండల కేంద్రం ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 30**

అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఇంటిని ఢీకొట్టిన పెళ్లి బృందం బస్సు. బస్ డ్రైవర్ మృతి.పలువురికి గాయాలు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లాలలో యూరియా కొరత లేకుండా చూడాలి

**ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 30**

ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జిల్లాలలో యూరియా కొరత వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని యూరియా కొరత లేకుండా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ ను కలిసి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలలో గత మూడు నెలల నుంచి యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా అత్యవసరం ఉన్నందున రైతులు జిల్లాలలో ఫర్టిలైజర్స్ మరియు సొసైటీలలో తిరిగినా కూడా యూరియా దొరకడం లేదని రైతుల ఆవేదన చెందుతున్నారని ఆమె తెలిపారు. రైతులు యూరియా కోసం క్యూలైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, క్యూలైన్లు కట్టినా కూడా యూరియా దొరకడం లేదని ఆమె అన్నారు. రైతుల ఇబ్బందుల గురించి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి జిల్లా కలెక్టర్ కి వివరించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని



ఆమె కలెక్టర్ గారిని కోరారు.. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రైతులు యూరియా బస్తాల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు లైన్లో నిలబడి పరిస్థితి ఏర్పడిందని, అయినా కూడా యూరియా బస్తాలు దొరకడం లేదని రైతులు వాపోతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రైతులకు యూరియా బస్తాలు అందించాలని ఆయన జిల్లా కలెక్టర్ కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోరిక గోవింద్ నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సిద్ధం

### సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్టు 30 స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు




చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది...

## యూరియా కొరతపై బిఆర్ఎస్ నాయకుల మెరుపు ధర్నా!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు శనివారం మెరుపు ధర్నా నిర్వహిం చారు. యూరియా కొరతపై ప్రభుత్వం స్పందించి ఇప్పటిలోగా పంపిణీ చేస్తారో చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనకు ది అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ కమిషనరేట్‌కు ర్యాలీగా వెళ్లారు. వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ తరువాత అగ్రికల్చర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్ రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభ వాయిదా అనంతరం హరీశ్ రావు, కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కలిసి అసెంబ్లీ ఆవరణం నుంచి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి యూరి యా కొరతను నిరసిస్తూ ర్యాలీగా వెళ్లారు. యూరి యా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బయటకుకొచ్చి యూరి కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు, నేతలు ఆందోళనకు దిగారు.యూరియా కొరత ఎప్పుడు తీరుతుంది.. రైతులకు పూర్తిస్థాయిలో యూరియా ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని



డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు ఇక్కడినుంచి కదలబోమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఆందోళనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు రోడ్లెక్కి ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఆందోళన ఉధృతం కావడం తో పోలీసులు జోక్యం చేసు కొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావులతో పాటు పలువురిని అదుపు లోకి తీసుకున్నారు.

## దుబాయి ప్రభుత్వం కీలక నిర్ణయం పాస్‌పోర్ట్ రూల్స్ మార్చేసింది!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

దుబాయి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాస్‌పోర్ట్ రూల్స్ మార్చేసింది అక్కడి గవర్నమెంట్. కొత్త రూల్స్ ప్రకారం.. ఫోటో స్పష్టంగా ఉండాలి, బ్యాగ్రౌండ్ తెల్లగా ఉండాలి. ఫోటో సైజ్ 630%ఇ%810 పిక్సెల్స్ ఉండాలి. ఫోటోలో ఫేస్ 85 శాతం స్పష్టంగా కనిపించాలి. ఫోటోలో ఎలాంటి హావాభావాలు ఉండకూడదు. ఫోటో మొత్తం ఒకే రకమైన లైటింగ్ ఉండాలి. ఫోటోను ఎడిట్ చేయడం, ఫిల్టర్లు వాడడం చేయకూడదు. కళ్లజోడు ధరించకూడదు. ముఖంపై ఎలాంటి వస్త్రాలు కప్పుకోకూడదు. ముఖంపై ఎలాంటి నీడలు లేదా మెరుపులు ఉండకూడదు. చర్మం రంగు సహజంగా కనిపించాలి. దరఖాస్తుకు సమర్పించే ఫోటో మూడు నెలల కంటే పాతది కాకూడదు. మతపరమైన కారణాల వల్ల తల కప్పుకునే వారికి మినహాయింపు ఉంది. కానీ ముఖంలోని అన్ని భాగాలు (గడ్డం నుండి నుదురు వరకు, ముఖం అంచులు) స్పష్టంగా కనిపించాలి.ఈ కొత్త నిబంధనలు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

బయోమెట్రిక్ ప్రమాణాలకు అనుగుణంగా

ఈ మార్పులు ప్రధానంగా ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (%×జూూ%) బయోమెట్రిక్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. నిబంధనలు పాటించకపోతే పాస్ట్‌పోర్టు అప్లికేషన్ రిజెక్ట్ అవుతుంది. అందువల్ల, దరఖాస్తుదారులు




తప్పనిసరిగా ఈ మార్పులను పాటించాలని దుబాయ్‌లోని భారతీయ కాన్సులేట్ సూచించింది.


# సర్కారు భూమి ఆక్రమించి వ్యాపారం లెక్క సరిచేసిన హైడ్రా!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

–జూబ్లీఎన్క్లేవ్‌లో 4 పార్కులు, రహదారులను ఆక్రమించిన అక్రమార్కులు – స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా –ఆక్రమణలు కూల్చేసి, రూ. 400 కోట్లు విలువైన 16 వేల గజాల స్థలాన్ని కాపాడిన హైడ్రా హైడ్రాకు, రేవంతన్నకు ధన్యవాదాలు తెలిపిన స్థానికులు

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం



తెలంగాణ మూడవ శాసన సభ

కార్యక్రమ పట్టిక

2025, ఆగస్టు 30వ తేది, శనివారం - ఉదయం 10 గంటల 30 నిమిషాలకు

(ఆరవ సమావేశపు **మొదటి** రోజు)

***

సంతాప ప్రతిపాదన:

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపాదిస్తారు.............

"తెలంగాణ శాసన సభ సభ్యులు శ్రీ మాగంటి గోపీనాథ్ గారి మృతి పట్ల ఈ సభ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

హైదరాబాదు,
తేది: 29.08.2025.

డా. వి. నరసింహా చార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

ఉదయం 10.30 గంటలకు శాసనసభ, మండలి సమావేశాలు మొదలు. మొదటగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతికి సంతాప తీర్మాణం.

# ప్రియురాలి కోసం కట్టుకున్న భార్య నే చంపేశాడు శాడిస్ట్ భర్త పెళ్లయిన మూడు నెలలకే భార్యను చంపిన వైనం



**మహబూబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 30**

మరిపేడు మండలం, బాల్యతండాకు చెందిన గణేష్ కు సూర్యాపేట జిల్లా దక్షిణపల్లి గ్రామానికి చెందిన గౌతమీతో ఈ ఏడాది మే 18న వివాహం జరిగింది. గణేష్ కు కోరిన కట్న కానుకలు ఇచ్చి కోరిన విధంగా గ్రాండ్ గా వివాహం చేశారు. అయితే అప్పటికే తన క్లాస్ మేట్ తో ప్రేమయాణం కొనసాగిస్తున్న గణేష్ వరంగల్లో ఆటో డ్రైవింగ్ చేస్తే బాగా సంపాదించవచ్చు అని అందరినీ నమ్మించి భార్యతో సహా వరంగల్లో కాపురం పెట్టాడు.అంతా ఓకే, తాను అనుకున్నట్లే డబ్బు వచ్చింది, ఆటో కూడా కొనుక్కున్నాడు. జీవితం బాగానే సాగుతుంది. మరోవైపు తన క్లాస్ మేట్ తో ప్రేమ కంటిన్యూ చేస్తున్న గణేష్ ఆమెను పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. అందుకు ఎలాగైనా భార్యను వదిలించుకోవాలని ప్లాన్ వేశాడు. ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో భార్యను దిండుతో నొక్కి ఊపిరాడకుండా చేసి హతమార్చాడు. ఆ తర్వాత తన భార్యకు శ్వాస ఆడటం లేదని అందరినీ నమ్మించి 108కి కూడా ఫోన్ చేశాడు.పోలీసుల విచారణ లో తానే హత్య చేసునట్టు ఒప్పుకున్నాడు..


# డిజిటల్ అరెస్ట్ పేరుతో 82 ఏళ్ల వ్యక్తి నుంచి రూ.72 లక్షలు హాంఫట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

డిజిటల్ అరెస్ట్ పేరుతో 82 ఏళ్ల వ్యక్తిని మోసం చేశారు. హైదరాబాద్‌కు చెందిన 82 ఏళ్ల వ్యక్తికి వాట్సప్ వీడియో కాల్ వచ్చింది. నిందితులు ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని, మనీలాండరింగ్ కేసులో మీ ఆధార్ కార్డు లింక్ అయ్యిందని వయోధికుడిని బెదిరించారు. పది రోజుల పాటు డిజిటల్ అరెస్ట్ చేశామని బాధితుడిని వేధించి రూ.72 లక్షలు వసూలు చేశారు. అనంతరం తాను మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# సైబర్ మోసానికి గురైతే బాధపడొద్దు తక్షణమే 19 30 కాల్ చేసి ఫిర్యాదు చేయండి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

సైబర్ మోసానికి గురైతే బాధపడుతూ కుంగిపోవద్దు. తక్షణమే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయండి లేదా https://cybercrime.gov.inలో కంప్లైంట్ నమోదు చేయండి. మోసానికి గురైన మొదటి గంటలోగా ఫిర్యాదు చేయడం ద్వారా మీ డబ్బు రీఫండ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తెలంగాణ పోలీస్

# రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సమయంలో పోలీస్ కర్తవ్యం.





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

ఏలూరు పోలీసులు ఛేదించిన కేసులో రైతు ట్రాక్టర్ తిరిగి అప్పగించిన పోలీసులు. పోలీస్ స్టేషన్లో రైతు ఏడ్చిన వీడియో వైరల్ దేశవ్యాప్తంగా ఏలూరు పోలీసులకు ప్రశంశలు. సోషియల్ మీడియాలో వైరల్ కావడంతో శభాష్ ఏలూరు పోలీసులు అంటు కామెంట్స్.

# ఏసీబీ కోర్టు సంచలన తీర్పులంచం తీసుకున్న సబ్-ఇన్‌స్పెక్టర్‌కు ఏడేళ్ల జైలు శిక్ష!

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**




ఆగస్టు 30 శివ శంకర్. చలువాది నిందితులను జైలు పంపించాల్సింది పోయి తానే జైలుపాలు అయ్యాడు ఓ పోలీసు అధికారి. ముద్దాయిలను అరెస్టు చేయకుండా ఉండేందు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఓ సబ్-ఇన్‌స్పెక్టర్‌కు అవినీతి నిరోధక కోర్టు భారీ శిక్ష విధించింది. ఏడేళ్ల జైలు శిక్షతో పాటు 2.50 లక్షల రూపాయల జరిమానాను కూడా విధించింది ఏసీబీ కోర్టు. ముద్దాయిలను అరెస్టు చేయకుండా ఉండేందుకు లక్ష రూపాయలు డిమాండ్ చేశాడు సబ్ ఇన్స్‌పెక్టర్. దీంతో బాధితుల నుంచి లంచం తీసుకుంటుండగా.. సబ్-ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో అతన్ని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. విచారణ జరిపిన ఏసీబీ కోర్టు సదరు ఎస్ఐకు భారీ శిక్ష విధించింది. ఏడేళ్ల జైలు శిక్షతో పాటు 2.50 లక్షల రూపాయల జరిమానాను విధించింది విశాఖపట్నంలో నివసిస్తున్న ఓ మహిళ తన భర్త మంగరాజు, అతని తల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్లపై వరకట్నం వేధింపుల కేసు పెట్టింది. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్‌లో పెద్దయ్య 2015లో ఎస్సైగా పని చేస్తున్న సమయంలో సదరు మహిళ ఫిర్యాదు చేసింది. దీంతో మంగరాజు, అతని కుటుంబ సభ్యులపై వరకట్నం నిషేధం చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ముద్దాయిలను అరెస్ట్ చేయకుండా ఎస్సై తాత్సారం చేశారు. అరెస్ట్ చేయకుండా ఉండేందుకు మంగరాజు నుంచి లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేశాడు ఎస్ఐ పెద్దయ్య. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఎస్ఐ పెద్దయ్యను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసు విచారించిన ఏసీబీ కోర్టు.. పెద్దయ్యకు ఏడేళ్ల జైలు శిక్షతో పాటు 2.50 లక్షల రూపాయల జరిమానాను విధించింది.

# నాణెం పై తెలుగు భాష.

## ఇంగ్లీష్ వాళ్ళు మన తెలుగు భాషకు పట్టం కట్టారు.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**



ఆగస్టు 30ఒకసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతుంది. గాంధీజీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయి పటేల్, ఆంధ్ర ప్రముఖుడు మహా మేధావి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య తదితరులు ఆ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పట్టాభి సీతారామయ్య ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్య " ను సభ దృష్టికి తీసుకువచ్చారు.


పట్టాభీ ! నువ్వు ' ఆంధ్ర రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం,' అని ఎప్పుడూ అంటూ ఉంటావు అసలు నీ ఆంధ్ర రాష్ట్రం ఎక్కడ ఉందయ్యా ? మీరంతా 'మద్రాసీ'లు కదా ? అంటూ పటేల్ ,గాంధీ మరి కొంత మంది తెలుగు మాతృ బాషా కాని వారు ఎగతాళిగా మాట్లాడారు.

అప్పుడు వెంటనే పట్టాభి సీతారామయ్య తన జేబులో నుంచి అణా కాసును తీసి " సర్దార్ జీ ! దీనిపై ' ఒక అణా ' అని అధికార భాష అయిన ఆంగ్లంలోనూ జాతీయ భాష అయిన హిందీలోనూ దేశంలో అత్యధికులు మాట్లాడే బెంగాలీలోనూ ఆ తర్వాత ' ఒక అణా ' అని తెలుగులోనూ రాసి ఉంది. ఇది బ్రిటిష్ వారు తయారు చేసిన అణా నాణెం.

(అప్పటికి భారతదేశానికి ఇంకా స్వతంత్రం రాలేదు) మరి ఈ నాణెం పై మా ' తెలుగు భాష ఉంది కానీ, మీ గుజరాతీ భాష ఎక్కడా లేదే అంటూ చురక వేశారు. పటేల్ , గాంధీ మరి కొంత మంది తెలుగు మాతృ బాషా కాని వారు ఆశ్చర్యపోయారు. భారత దేశానికి స్వతంత్రం రాక ముందే బ్రిటిష్ ప్రభుత్వం వారు మనలను పరిపాలించే రోజుల్లోన తెలుగు భాషకున్న ప్రాచీనతను గొప్పదనాన్ని గుర్తించి, వారు ముద్రించిన నాణెల మీద అధికార భాష ఇంగ్లీషు, జాతీయ భాష హిందీ, ప్రపంచం లో అధికంగా మాట్లాడే బెంగాలీ భాష, తెలుగు భాష లను ప్రవేశ పెట్టి, మన తెలుగు చరిత్ర గొప్పదనం అందరికి తెలియపర్చారు. తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

# అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎంలలో చంద్రబాబుకు మూడో స్థానం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**



మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట 'ఇండియా టుడే' సర్వే దేశంలోని 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల సీఎంల పనితీరుపై సర్వే ఈ సర్వేలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ప్రథమ స్థానం మమతా బెనర్జీ, చంద్రబాబులకు వరుసగా రెండు, మూడు ర్యాంకులు దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎంలలో చంద్రబాబు మూడో స్థానం దక్కించుకున్నారు. దేశంలోని 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల సీఎంల పనితీరుపై 'ఇండియా టుడే' సర్వే నిర్వహించింది. 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన ఈ సర్వేలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ 36 శాతం జనామోదంతో ప్రథమ స్థానంలో నిలిస్తే.. 12.5 శాతంతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే చంద్రబాబు 7.3 శాతం జనామోదంతో మూడో స్థానంలో ఉన్నారు. బిహార్ సీఎం (4.3 శాతం), తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ (3.8 శాతం) వరుసగా నాలుగు, ఐదో స్థానాల్లో నిలిచారు. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఇదే సర్వేలో చంద్రబాబు ఐదో స్థానంలో ఉన్నారు. ఇక, 'ఇండియా టుడే' 2001 నుంచి ఏడాదిలో రెండు సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట సర్వే నిర్వహిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటోంది.

# ఓట్ల చోరీ వెనుక ఆ ముగ్గురు..


**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఆరా: బిజెపి, ఆర్ఎస్ఎస్, కేంద్ర ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆరోపించారు. బీహార్‌లో ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా శనివారం ఆరాలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి రాహుల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. బీహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిపిన దాడిగా విమర్శించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందన్నారు. ఓటు అనేది దళితులు, మైనారిటీలు, మహిళలకు ఒక హక్కు అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం ఓటు హక్కును హామీని ఇస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుని ప్రజల ఓటు హక్కును తొలగించడం ద్వారా బిజెపి రాజ్యాంగంపై దాడి చేస్తోందని విమర్శించారు.

'బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతారు'

ఈ యాత్రలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పచ్చి బూటకపు నిర్ణయంగా అభివర్ణించారు. 'బిజెపికి రోజులు ముగిశాయి. ప్రజలు ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారు. దీనికి బీహార్ ఎన్నిక కీలకం కానున్నాయి. దేశం మొత్తం దీనిని గమనిస్తోంది. ప్రజలను వాడుకుని నాశనం చేసే పార్టీ బిజెపి. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పనిచేయాలని ఆశించాం. కానీ అది ఇప్పుడు బిజెపి జుగాడ్ కమిషన్‌గా మారిపోయింది.

## ఒక ఉద్యోగం నుండి వేరే ఉద్యోగానికి వెళితే పే ప్రొడక్షన్



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
Public Services - Employees of local bodies who were appointed through A.P.P.S.C./D.S.C., in Govt. Service – Pay Protection – Amendment Orders – Issued.

FINANCE (HR-II-FR) DEPARTMENT

G.O.Ms.No. 179 Dt:29/11/2018

Read the following:

1. G.O.Ms.No. 105, Finance (FR II) Department, dated 02.06.2011.
2. G.O.Ms. No. 45, Finance (FR II) Department ,dated 19.02.2014.
3. Representation of A.P. Secretariat Association,Velagapudi, Amaravathi, dt:03.08.2018.

******

ORDER:

In the G.O first read above, Government have issued orders for the former employees of local bodies who are appointed later through A.P.P.S.C. and D.S.C., into Govt. Service on or after 10-12-2004, and who are continuing in government service as on today be given pay protection under F.R 22(a) (iv) with monetary benefit from the date of issue of those orders i.e, 02.06.2011.

2. In the G.O second read above, Government issued further orders extending the benefit of pay protection to the employees of Local Bodies who are appointed later through APPSC and DSC in to Government service between 02.06.2011 and 31.12.2013. The monitory benefit allowed from the date of issue of those orders i.e.19.02.2014.

3. In the reference third read above, the Andhra Pradesh Secretariat Association (APSA), Velagapudi has requested for protection of pay to the 2018 batch ASOs, who hailed from local body services i.e teachers under FR 22 (a)(iv) on par with the earlier batches.

4. Government after careful examination of the matter taken a considered decision and here by issue amendment to omit the following phrase in para (6) of the G.O. first read above.

"and who are continuing in Government service as on today"

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

PEEYUSH KUMAR
SECRETARY TO GOVERNMENT (FP)

To
All Departments of Secretariat (10 copies each)
The Accountant General, A.P., Hyderabad (20 copies)
The Accountant General, A.P., Hyderabad (by name)
The Pay and Accounts Officer, Ibrahimpatnam
The Secretary to Governor, A.P., Hyderabad.
All Secretaries to Government.
The Private secretary to the chief Minister and Private Secretaries to all Ministers.
A.P. Secretariat Service Association, A.P. Secretariat, Velagapudi.
All the Heads of Departments (including Collectors and District Judges).
The Registrar, High Court of Andhra Pradesh, Hyderabad (with covering letters)
All the District Treasury officers.
The Secretary, A.P. GENCO/TRANSCO.
The General Manager, A.P. State Road Transport Corpora8on, Hyderabad (with covering letter)
All District Educational Officers.
All District Panchayat Officers.
All Secretaries of Zilla Grandhalaya Samsthas through the Director of Public Libraries, Hyderabad.
All Secretaries of Agricultural Market Committees through Director of Marketing, A.P.,
All Commissioners/Special Officers of Municipalities.

SECTION OFFICER

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

ఒక ఉద్యోగం నుండి వేరే ఉద్యోగం వెళితే పే ప్రొటెక్షన్ తో కొత్త ఉద్యోగం లో చేరాలి ఈ విషయాన్ని తెలిపే ప్రభుత్వ ఉత్తర్వులు

## దివ్యాంగ పింఛన్లు అందుకుంటున్నవారికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విజ్ఞప్తి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దివ్యాంగ పింఛన్లు అందుకుంటున్న వారికి ముఖ్య విజ్ఞప్తి. గత 15రోజులుగా దివ్యాంగ పింఛన్లు రద్దు చేశారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. దివ్యాంగుల పింఛన్లు అందుకుంటున్న వారికి రాష్ట్ర వ్యాప్తంగా పునఃపరిశీలన కోసం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 40శాతం కంటే తక్కువగా ఉన్న వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. వీరు అప్పీలు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇప్పటికే చాలా మంది మున్సిపాలిటీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో అప్పీలు చేసుకున్నారు. వీరందరికీ సెప్టెంబర్ 1వ తేదిన యధావిధిగా పింఛన్లు అందుతాయి. అయితే ఇంకా అప్పీలు చేసుకోని వారు ఇవాళ అంటే ఆగష్టు 30, శనివారం సాయంత్రం 5గంటల లోపు మున్సిపాలిటీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఎవరైతే అప్పీలు చేసుకుంటారో వారికి 1వ తేది యాధావిధిగా పింఛన్లు అందుతాయి. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం... అమిలినేని సురేంద్ర బాబు కార్యాలయం ప్రజావేదిక

## ఈ రోజు సభ ప్రారంభం కాబట్టి అసెంబ్లీకి వచ్చాను. రేపటి నుండి నేను రాను



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

వరదల సమయంలో మనం ఉండాల్సింది అసెంబ్లీలో కాదు ప్రజల్లో... ఈ సమయంలో ప్రజల్లో ఉండి, వారి కష్టాలు తీర్చడమే నా లక్ష్యం...

## పదవి విరమణ రోజే.మళ్లీ పదవి!



**యాదాద్రి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 30**

యాదగిరిగుట్ట ఈవోగా ఎస్.వెంకట రావు నియామకం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్గా నేటితో పదవి విరమణ యాదగిరిగుట్ట ఆలయ ఈవో / శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ

## ఆర్టీసీబస్సులో పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత



**తొర్రూరు నివాస్ న్యూస్ ఆగస్ట్ 30**

ఆర్టీసీబస్సులో ప్రయాణిస్తూ అనుకోకుండా వస్తువులు ఉన్న తన బ్యాగును మరిచిపోయి బస్సు దిగిపోయిన ప్రయాణికురాలి బ్యాగును తిరిగి ఆమెకు అప్పగించిన సంఘటన శనివారం ఉప్పల్ బస్టాప్ లో చోటుచేసుకుంది. తొర్రూర్ ఆర్టిసి కంట్రోలర్ ధర్మారపు దర్గయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. తొర్రూరు ఆర్టీసీ బస్సు డిపోకు చెందిన బస్సులో ఒక ప్రయాణికురాలు శనివారం జగద్గిరిగుట్టకు వెళుతున్న క్రమంలో బస్సు దిగే హడావుడిలో ఆర్టీసీ బస్సులో తన బ్యాగు మర్చిపోయి హడావుడిగా దిగిపోయింది. కొద్దిసేపటి తర్వాత తన బ్యాగును, అందులో ఉన్న సెల్ ఫోను, కొంత నగదు బస్సులో పోగొట్టుకున్నట్లు గుర్తించిన మహిళ వెంటనే ఉప్పల్ రింగ్ రోడ్ లోని ఆర్టీసీ బస్ స్టాప్ వద్దకు చేరుకొని బస్సులో తన బ్యాగులు మర్చిపోయిన విషయాన్ని బస్ స్టాప్ లో డ్యూటీ లో ఉన్న ఆర్టీసీ కంట్రోలర్ ధర్మారపు దర్గయ్యకు వివరించింది. వెంటనే స్పందించిన కంట్రోలర్ దర్గయ్య తమ డిపోకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్లకు ఫోన్ చేసి ఆ బస్సులో మహిళ ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును, సెల్ ఫోనును తెప్పించి ఆ ప్రయాణికురాలికి అందజేశారు. తాను మర్చిపోయిన బ్యాగును వెంటనే స్పందించి తనకు గట్టిగా చేసిన ఆర్టీసీ కంట్రోల్ జరగకు ఆ మహిళా ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకులాలకు నూతన సెక్రటరీగా కృష్ణ ఆదిత్య ఐఏఎస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**

తెలంగాణ గురుకులాల నూతన సెక్రటరీగా.. కృష్ణ ఆదిత్య ఐఏఎస్ ప్రస్తుత సెక్రెటరీ అలుగు వర్షిణి బదిలీ

## యూరియా అడిగిన రైతును చెంప మీద కొట్టిన ఎస్ఐ

### యూరియా కోసం వచ్చిన రైతులపై పోలీసుల దౌర్జన్యం



**నారాయణపేట జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 30**

నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరులో యూరియా అడిగిన రైతును చెంప మీద కొట్టిన ఎస్ఐ ఈ ప్రభుత్వంలో తమకు విలువ లేదని.. యూరియా ఇవ్వకుండా తిరిగి తమనే కొడుతున్నారని రైతుల ఆవేదన...

## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు

**హైదరా బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 30**




వాషింగ్టన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమనిఅమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచ్చింది. టారిఫ్లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. "ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచ్చింది. టారిఫ్లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. "ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

## "మేడారం జాతరతో రైతుల పంట నష్టం నష్టపరిహారం కోసం రైతుల ఉద్యమ కమిటీ

**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 30:**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ వనదేవతల మహా జాతర ప్రతి రెండేళ్లకోసారి జరుగుతూ, ఆదివాసీ సంప్రదాయాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక లాంఛనాల నడుమ గిరిజన పూజారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతుంది.

2026 జనవరి నెలలో జరగబోయే జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం ?150 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో జాతర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.

అయితే, జాతర పనుల కారణంగా మేడారం పరిసర గ్రామాలైన ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, రెడ్డిగూడెం, నార్లపూర్, వెంగళాపూర్ ప్రాంత రైతులు వందల ఎకరాల్లో పంటలు వేయకుండా బీడుగా ఉంచుతున్నారు. దీని వలన సుమారు రెండు వేలమంది రైతులు నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి:

పంటలు వేయని రైతులపై సర్వే చేసి,

ప్రతి ఎకరాకు ?50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

మేడారం తో పాటు సమీపంలోని మరో మూడు గ్రామపంచాయతీల రైతులు కలిసి, మేడారం సమ్మక్క భవన్లో సమావేశమై "మేడారం జాతర పంట నష్టపరిహార కమిటీ"ని ఏర్పాటుచేసుకున్నారు.

కమిటీ పదవులు: అధ్యక్షుడు: ఆలం కృష్ణ (మేడారం)

ఉపాధ్యక్షులు: గొంది రమేష్, భుక్య శ్రీను, జంగ హనుమంత రెడ్డి, అల్లెం కిరణ్

ప్రధాన కార్యదర్శులు: దబ్బ సాంబశివరావు, చర్ప చంద్రశేఖర్, మొక్క నరేందర్, ఎల్లబోయిన ముత్తేష్



గౌరవ అధ్యక్షులు: రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి

ముఖ్య సలహాదారులు: చిడం బాబురావు, గొంది శ్రీధర్, సిద్ధబోయిన శివరాజ్, జీడి బాబురావు, సోలం వెంకన్న, పీరీల వెంకన్న, గోపాలపురం సతీష్, నల్లమొక్క లక్ష్మీ సమ్మయ్య, సంకె ప్రణయ్, ఆలం సమ్మారావు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు. తరువాత రైతులంతా కలిసి వనదేవతలను దర్శించుకుని, పంట నష్టపరిహారం మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.

## ఎస్టి కమిషన్ ఆదేశాలు భేఖాతర్




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఉలవపాడు (నెల్లూరు) : తాము పర్యటించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను నిగ్గుతేల్చేంతవరకు నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీకోసం చేపట్టి భూ సేకరణ ప్రక్రియను ఆపాలంటూ జాతీయ ఎస్టి కమిషన్ ఇచ్చిన ఆదేశాలను అధికారయంత్రంగం పట్టించుకోలేదు. శనివారం నాడు కూడా సర్వే కొనసాగించారు. దీనిని స్థానిక గిరిజనులు ప్రతిఘటించి, తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో అధికారులు గ్రామం నుండి వెనుతిరిగారు. ఎస్టి కమిషన్ ఆదేశాలను సైతం అధికారయంత్రాంగం బేఖాతరు చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. కరేడులోని రామకృష్ణాపురంలో రెవెన్యూ, సచివాలయ అధికారులు శనివారం ఉదయమే హౌస్హెూల్డ్ సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళీ కూడా పాల్గన్నారు. సర్వేలో భాగంగా తొలుత గ్రామసభ నిర్వహించి, స్థానికులతో ముఖాముఖి మాట్లాడానికి అధికారులు ప్రయత్నించారు. ఈ సభలోనే స్థానిక మహిళలు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'మా వివరాలు చెప్పం.. మా ఇళ్లు భూములు ఇవ్వం ' అంటూ తిరగబడ్డారు. ' ఈ గ్రామాన్ని వదిలి ఎక్కడికి పోము' అని స్పష్టం చేశారు. వారికి నచ్చచెప్పి సర్వేను పూర్తి చేసుకుపోవడానికి అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో హౌచిస్హెూల్డ్ సర్వేను నిలిపివేసిన అధికారులు అక్కడి నుండి వెనుతిరిగారు. అనంతరం సమీపంలోని ఉప్పరపాలెంలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన గ్రామసభకు అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమస్యలపై స్థానికులు వినతిపత్రం అందచేశారు.

ఇది ఆక్షేపణీయం : రైతు సంఘం

ఎస్టి కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ భూ సేకరణ ప్రక్రియను కొనసాగించడం సరికాదని, అధికారుల ఈ చర్య ఆక్షేపణీయమని రైతు సంఘం పేర్కొంది. ఈ మేరకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య శనివారం సాయంత్రం విడుదల

చేసిన ప్రకటనలో ఎస్టి కమిషన్ చెప్పినా పోలీస్ యాక్ట్ 30, 144వ సెక్షన్ విధించి రైతులను భయభ్రాంతులను చేసి భూ సేకరణ పనులను కొనసాగిస్తున్నారని తెలిపారు. అధికారుల ఈ చర్య రైతు, ప్రజా వ్యతిరేకమని పేర్కొన్నారు.